**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/15/2019. తేది:2-02-2019

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎక్స్ టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ నిరుద్యోగ యువతి, యువకులకు అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ప్రొవైడర్ శిక్షణ కార్యక్రమం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద ఫిబ్రవరి 20 నుంచి మార్చి 13, 2019 వరకు 25 రోజుల శిక్షణ కొరకు నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని విస్తరణ విద్యాసంస్థ డైరెక్టర్ డా॥మధుబాబు తెలిపారు. ఇంటర్ లేదా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా పాస్ అయిన తెలంగాణ రాష్ట్ర విద్యార్థి, విద్యార్థినులు అర్హులని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిక అయిన వారికి శిక్షణ కాలంలో ఉచిత వసతి మరియు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తామన్నారు.

శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు స్వయం ఉపాధి అవకాశాలు లేదా వ్యవసాయ సంబంధిత ప్రభుత్వ, ప్రైవేటు మరియు ఎన్‌జీఓ సంస్థలలో ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయి. ఆసక్తి గల అభ్యర్థులు ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ యొక్క వెబ్‌సైట్ (www.eeihyd.org)నుంచి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని వారి యొక్క వివరాలు అప్లికేషన్‌లో నింపి పోస్ట్ ద్వారా గాని ఈ-మెయిల్ ద్వారా గాని పంపాలని సూచించారు. దరఖాస్తు పంపడానికి చివరి తేది ఫిబ్రవరి 15, 2019. మరిన్ని వివరాల కొరకు ఈఈఐ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు. ఈ శిక్షణా కార్యక్రమం నిర్వాహకులు డా॥ఎస్.చంద్రశేఖర్, ప్రొఫెసర్, ఈఈఐ మరియు డా॥డి.శిరీష, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈఈఐని కార్యాలయం పనివేళలో సంప్రదించవచ్చు.

సంప్రదించవలసిన చిరునామా:
ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్, రాజేంద్రనగర్, హైదరాబాద్-30.
ఫోన్ నెం. 040-24015368 (ఉ॥10 గంటల నుంచి సా॥ 5 గంటల వరకు)
ఈ-మెయిల్: eei1962@yahoo.in

పౌరసంబంధాల అధికారి